## విలేకరులు కావలెను

ప్రతిజ్ఞ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలలో జిల్లా రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జులు, మండలాలవారిగా విలేకరులు కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి
వేణు
7032356032



# ప్రతిజ్ఞ

తెలుగు దిన పత్రిక

ప్రజాహితం - మా అభిమతం





PUBLISHED FROM : హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి   ఎడిటర్ : మోదుగు వేణు   శనివారం 18 ఏప్రిల్ 2026


## ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ కు న్యాయమైన సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి

ఖమ్మం బ్యూరో ఏప్రిల్ 17(ప్రతిజ్ఞ పత్రిక)

ఖమ్మం నగరం: ఉద్యోగుల హక్కుల సాధనకై టీజీఈ జెఎసి తలపెట్టిన భోజన విరామం నిరసన ప్రదర్శనలో భాగంగా నల్ల బ్యాడ్జీలతో ఖమ్మం ఆర్డీవో ఆఫీసు ముందు దాదాపు రెండు వందల మందికి పైగా ఉద్యోగులు ఉపాధ్యాయులు రిటైర్డ్ పెన్షనర్స్ తో నిరసన ప్రదర్శన నిర్వహించి ఆర్టీవో ఆఫీసులో టీఈ జేఏసీ రాష్ట్ర కమిటీ నిర్దేశిత విజ్ఞాపన పత్రం ఇవ్వడమైనది. ఈ కార్యక్రమాన్ని టీఎన్జీవోస్ నగర కమిటీ అధ్యకులు బెజ్జంకి ప్రభాకరాచారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రెండవ పిఆర్సి 51% ఫిట్మెంట్ తో ఇవ్వాలని మాట్లాడారు టీఎన్జీవోస్ నగర కార్యదర్శి పోలవరపు వీరాంజ నేయులు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలి అన్నారు. ఆర్ అండ్ బి జిల్లా డిపార్ట్మెంట్ ఫోరం అధ్యక్షులు రాయపూడి సూర్య నారాయణ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న పదమూడు వేల కోట్ల రూపాయల పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలి అని అన్నారు ఇరిగేషన్ ఎంప్లాయిస్ జిల్లా ఫోరమ్ అధ్యక్షులు రాజ్ కుమార్ మాట్లాడుతూ హెల్త్ కార్డ్స్ మే ఒకటి నుండి అమలు చేయాలి అన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల ఉపాధ్యాయులు పెన్షనర్స్ సంఘాల జిల్లా బాధ్యులు బస్వరాజు ఉపేందర్ రావు మాట్లాడుతూ పెన్షనర్స్ బకాయిలను వెంటనే చెల్లించాలి అన్నారు. పి. సాంబశివ మాటాడుతూ ఈ కుబేర్ నుండి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ చెల్లింపులను తప్పించి జిటిఓ ల ద్వార చెల్లించాలి అన్నారు, నిరంజన్ మాట్లాడుతూ 2023 తరువాత రిటైడ్ అయిన పెన్షనర్స్ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి అన్నారు పోలూరి ముత్తయ్య మాట్లాడుతూ న్యాయమైన సమస్యలు అరవై ఒక్కటి ఇంకా పెండింగ్లో ఉన్నాయి వాటిని కూడా ప్రభుత్వం పరిష్కారం చేయాలన్నారు ఎస్. పూర్ణచందర్ రావు మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాల కాలం గడిచింది ఇంకా ఎంత కాలం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ ఓపికతో ఉండాలి అని అన్నారు. చిలకబత్తిని కనకయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తలుచుకుంటే ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ సమస్యలు పరిష్కారం



చేయడం పెద్ద విషయం కాదు ఆ దిశగా ఆలోచించాలి అన్నారు పోతూ రాజు మాట్లాడుతూ త్వరలో అసెంబ్లీ ఎన్నికలు రానున్నాయి అనే విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ విషయంలో సానుకూలంగా వ్యవహరించాలి అన్నారు తెలగమల్ల గోవింద్ మాట్లాడుతూ ఇప్పటికే చాలా ఆలస్యం అయినది కాబట్టి తక్షణమే ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ సమస్యలను ప్రభుత్వం పరిష్కార దిశగా కదలాలి అన్నారు. చెన్నోజు పుల్లయ్య మాట్లాడుతూ జిపిఎఫ్, టిఎస్ జిఎల్ఐ లలో ఉన్న డబ్బులు ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్స్ దాచుకున్న డబ్బులు కాబట్టి వాటిని పెండింగ్ లో పెట్టడం అన్యాయం. తక్షణమే చెల్లించాలి అన్నారు జనార్ధనాచారి మాట్లాడుతూ ఐఎఫ్ఎమ్ ఎస్ ను తొలగించి డిటిఓ కు పూర్వం ఉన్న వైభవం తీసుకొని రావడం ద్వారా మాత్రమే ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్స్ లకు న్యాయం జరుగుతుందన్ని చెల్లింపులు చేయడంలో పారదర్శకత ఉంటుంది అని అన్నారు. టీ జెఎసి భాగస్వామ్య సంఘాల బాధ్యులు, టీఎన్జీవో టీజీవోస్, యుటిఎఫ్ టిపిటిఎఫ్, పిఆర్ టియు పెన్షనర్స్ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు




ప్రతిజ్ఞ పత్రిక ఏప్రిల్ 17 ఇల్లందు నియోజక వర్గం

ప్రత్యేక పార్లమెంట్ సమావేశంలో మహిళా బిల్లుపై మాట్లాడకుండా తెలంగాణ విభజన ఇండియా పాకిస్తాన్ విభజనతో పోల్చి రాజ్యాంగాన్ని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అవగాహన రాహిత్యంతో తేజస్వి సూర్య అవమానపరిచారు ఇది తెలంగాణ అమరవీరుల త్యాగాలను అవహేళన చేయడమే ఈ మాటలను వెంటనే వెనక్కు తీసుకుంటూ వేషారత్ గా తెలంగాణ ప్రజలకు క్షమాపణ తెలుపాలని క్షమాప చెప్పాలి తెలంగాణ ఏర్పాటు కోసం బీజేపీ కూడా తెలంగాణ జేఏసీ లో భాగస్వామ్యం ఉండి రోడ్లమీద ఉద్యమాలు చేసింది తెలంగాణ బిల్లు ఏర్పాటు లో గట్టి మద్దతు నిచ్చిందనే సోయి లేకుండా పార్లమెంటులో మాట్లాడడం విచారకరం పార్లమెంటులో దాదాపు అన్ని పార్టీలు తెలంగాణ బిల్లుని ఆనాడు సమర్థిస్తూ వచ్చాయి ఈ సభ్యునికి తన అవగాహన లేకుండా మాట్లాడటం బాధాకరం ఇలాంటి దిగజారుడు మాట్లాడడం తీవ్రంగా ఖండిస్తున్నాం ఈ మాటలు వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఆ సభ్యుని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం తెలంగాణ ఉద్యమకారులు మాజీ జిల్లా గ్రంధాలను చైర్మన్ దిండిగల రాజేందర్ డిమాండ్ చేశారు

## విద్యుత్ షార్క్ సర్క్యూట్ తో మొక్కజొన్న పంట దగ్ధం. చేతికొచ్చిన పంట బుగ్గిపాలు





ఖమ్మం బ్యూరో ఏప్రిల్ 17 (ప్రతిజ్ఞ పత్రిక)

ఖమ్మం జిల్లా: రఘునాథపాలెం గ్రామంలో కాట్రాల పుల్లయ్య తండ్రి సంగయ్య రైతు పొలంలో నాలుగు ఎకరాల మొక్కజొన్న పూర్తిగా కాలిపోవడం జరిగింది దీనికి కారణం లెవెన్ కె.వి కరెంటు వైర్లు కిందికి ఉండటం కారణం పంటకు సాట్ సర్క్యూట్ అయి నాలుగు ఎకరాల మొక్కజొన్న పూర్తిగా కాలిపోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు మాట్లాడుతూ చేతికి వచ్చిన పంట విద్యుత్ షార్క్ సర్క్యూట్ తో మొక్కజొన్న పంట కాలిపోవడంతో రైతు మనో ఆవేదన చెంది తనకు న్యాయం చేయాలని కోరారు.

## మాలల జనాభా తగ్గింపు కుట్రా? గణాంకాల్లో మోసం బహిర్గతం చేయాలి

-కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలపై కుట్ర
-మాలలపై కుట్ర తోనే ఎస్సీ వర్గీకరణ చేసిన రేవంత్ రెడ్డి
-ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ లో ఉన్న మాల మంత్రులు బయటికి రావాలి
-మాలమహానాడు జిల్లా ఇంచార్జి దామాల సత్యం

ఖమ్మం జిల్లా బ్యూరో ప్రతిజ్ఞ న్యూస్ ఏప్రిల్ 17



తెలంగాణ రాష్ట్రంలో మాలల జనాభాపై ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలపై మాల మహానాడు నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాల మహానాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి దామాల సత్యం మాట్లాడుతూ, 2011 జనగణన ప్రకారం మాలల జనాభా సుమారు 15 లక్షలు ఉండగా, తాజా లెక్కల్లో 14 లక్షలుగా తగ్గించడం అనుమానాస్పదమని మండిపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో మాలల జనాభా 55,70,244గా నమోదు కాగా, ఇప్పుడు తెలంగాణలో జనాభా తక్కువగా చూపించడం వెనుక అసలు కారణాలు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇతర కులాల జనాభాలో మార్పులు లేకపోయినా, మాలల జనాభానే తగ్గించడం అనేది పక్కా కుట్రగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ అంశంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు పూర్తిగా విఫల మయ్యాయని సత్యం ఆరోపించారు. మాలల హక్కులు, ప్రాతినిధ్యాన్ని దెబ్బతీసేలా ఉద్దే శపూర్వకంగా జనాభాను తగ్గించి చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిజమైన గణాంకాలను బయటపెట్టాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా మాలలతో కలిసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే ప్రభుత్వ కార్యాలయాల ముట్టడులు, భారీ నిరసనలు చేపడతామని స్పష్టం చేశారు. మాలల జనాభా అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, లెక్కల్లో పారదర్శకత పాటించాలని దామాల సత్యం డిమాండ్ చేశారు.

## కలెక్టర్ ను కలిసిన నాగండ్ల దీపక్ చౌదరి



ఖమ్మం రూరల్ ఏప్రిల్ 17(ప్రతిజ్ఞ దినపత్రిక)

ఖమ్మం నగరం లోని 3 టౌన్ ప్రాంత సమస్య పై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిసేటి గారిని కలెక్టర్ గారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందచేసిన ణజజ ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 46 వ డివిజన్ లో రైల్వే అండర్ బ్రిడ్జి నుండి కలెక్టర్ గారి బంగ్లా ప్రక్కనుండి నేరుగా గాంధీ చౌక్ వరకు చేరుకునే విధంగా రోడ్ నిర్మాణం కొరకు అనుమతి కోరుతూ వినతి పత్రం ఇవ్వనైనది. దీని మూలంగా ప్రయాణ దూరం తో పాటు ట్రాఫిక్ సమస్య బాగా తగ్గుతుంది. ఇప్పుడున్న రోడ్ చాలా ఇరుకుగా ఉండి జనావాసాల గుండా పోవడం తో పాటు స్వర్ణ భారతి కళ్యాణ మండపం వద్ద రోడ్ ఇరుకు గా ఉన్న కారణంగా ప్రయాణికులు తీవ్ర ట్రాఫిక్ సమస్య ఎదుర్కోవాల్సి వస్తుంది. కావున గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి తో పాటు కలెక్టర్ గారి దృష్టి కి కూడా ఈ సమస్యను తీసుకురావడం జరిగిందని అన్నారు. వారి వెంట మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, ూవీజ డైరెక్టర్ బోజడ్ల సత్యనారాయణ, అ్‌బఛ నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు, నగర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ

## ఖమ్మం 45 డివిజన్ సీఎం రిలీఫ్ ఫౌండ్ పంపిని

ఖమ్మం రూరల్ ఏప్రిల్ 17 (ప్రతిజ్ఞ దినపత్రిక )




వ్యవసాయ శాఖ మంత్రియులు ప్రియతమ నాయకుడు శ్రీ తుమ్మల నాగేశ్వరావు శాంక్షన్ చేయించిన ఖమ్మం నియోజకవర్గం 45 డివిజన్ కి చెందిన కొందరికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఖమ్మం కార్పొరేషన్ నాగండ్ల దీపక్ చౌదరి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి ముజీబ్, మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అనంతలక్ష్మి, ప్రభాకర్, శ్రీదేవి, దండ సుజాత, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం 45 డివిజన్లో బోరుల్లోకి కలిషిత నీరు

ఖమ్మం రూరల్ ఏప్రిల్ 17 (ప్రతిజ్ఞ దినపత్రిక )

ఖమ్మం నగరంలోని 45వ డివిజన్ లో మామిళ్ళగూడెం సాయి టవర్స్ దగ్గర పెద్దనాల ఫ్లోరింగ్ అంత దెబ్బతిని చుట్టుపక్కల నివసిస్తున్న గృహాల్లోని బోరుల్లోకి మురుగునీరు ఇంకి కలుషిత నీరు వాడుకోవలసి వస్తుందని ఆ చుట్టుపక్కల ప్రజలు డిసిసి ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి గారు చెప్పినారు దాంతో ఈరోజు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను పిలిపించి మరియు ఫ్లోరింగ్ చేయుటకు ఎస్టిమేషన్ తయారు చేపించి త్వరలో పనులు ప్రారంభించవలసిందిగా చెప్పినారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్పొరేషన్ ప్రధాన




కార్యదర్శి ముజీబ్ గారు మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అనంతలక్ష్మి గారు ప్రభాకర్ గారు



శ్రీదేవి గారు దండ సుజాత గారు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇది దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం



ఖమ్మం రూరల్ ఏప్రిల్ 17

మహిళలే మన దేశ చోదక శక్తులు అని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. “అసలు ఇప్పుడు కొత్తగా మహిళా బిల్లు పెట్టాల్సిన అవసరం లేదు. 2023లోనే మహిళా బిల్లును మనం ఆమోదించుకున్నాం. ఇప్పుడు మహిళా బిల్లు ముసుగుతో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోంది. బీసీ, దళితులు, మైనారిటీలు, మహిళల పట్ల ఈ బిల్లు క్షమించరాని క్రూరమైన చర్య” అని అన్నారు.

## మీ అంతరాత్మ చెప్పేది విని ఓటేయండి మోదీ



ఖమ్మం రూరల్ ఏప్రిల్ 17 (ప్రతిజ్ఞ దినపత్రిక )

మహిళా రిజర్వేషన్ల చట్టం అమలుకు తీసుకొచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు, డీలిమిటేషన్‌కు సంబంధించిన మరో రెండు బిల్లులపై నేడు పార్లమెంట్‌లో ఓటింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు. “మీ ఇంట్లోని తల్లి, సోదరీమణి, కుమార్తె, భార్యను మనసులో తలచుకుని, మీ అంతరాత్మ చెప్పేది విని ఓటేయండి. మహిళా శక్తికి సేవచేయడానికి, వారిని గౌరవించేందుకు ఇదొక అద్భుత అవకాశం. మహిళల కొత్త అవకాశాలను దూరం చేయొద్దు” అని పేర్కొన్నారు.

## తెలంగాణపై అనుచిత వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించండి

**– లోక్‌సభ స్పీకర్‌కు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, తదితర ఎంపీల బృందం ఫిర్యాదు**

ప్రతిజ్ఞ ఏప్రిల్ 17



న్యూ ఢిల్లీ: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై భారతీయ జనతా పార్టీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ విభజన ప్రక్రియ భారత్–పాకిస్థాన్ విభజన కంటే దారుణంగా జరిగిందని ఆయన పోల్చడం పట్ల నిరసనగా.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, కాంగ్రెస్ తెలంగాణ ఎంపీల బృందం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను శుక్రవారం కలిసింది. పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించాల్సిందే.తేజస్వి సూర్య చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను పార్లమెంటు రికార్డుల నుంచి వెంటనేతొలగించాలని,తెలంగాణ గౌరవానికి భంగం కలిగించినందుకు గాను కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీలు కోరారు.ఈ ఎంపీల బృందంలో మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కడియం కావ్య, సురేష్ షెట్కర్, మరియు గడ్డం వంశీ ఉన్నారు.

## అమరజీవి దండి భాస్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళ్ళు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ప్రతిజ్ఞ ఏప్రిల్ 17

ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ. విద్యార్థి దశ నుండి ఎన్నో పోరాటాలు, ఉద్యమాలకి ముందుండి ప్రజల కోసం శ్రమించిన విప్లవ నాయకులు గొప్ప ఆదర్శ మూర్తి, ఎందరికో రాజకీయం గా మార్గదర్శి, ప్రముఖ జర్నలిస్ట్ సిపిఐ పార్టీ ముఖ్య నాయకులు అయినటువంటి కామ్రేడ్ శ్రీ దండి భాస్కర్ గారి 10 వ వర్ధంది సందర్భంగా వారి స్మారక స్థూపం వద్ద కొబ్బరికాయ కొట్టి పూలు వేసి ఘన నివాళ్ళు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ సందర్భంగా వారితో పాటు మేళ్లచెరువు సురేష్, భద్రా చారీ పాల్గొన్నారు.

# ఉస్మానియా హాస్పిటల్ పీజీ విద్యార్థి ఆత్మహత్య.. ర్యాగింగ్ ఆరోపణలు!

ఖమ్మం రూరల్ ఏప్రిల్ 17





హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ హాస్పిటల్ హాస్టల్‌లో మొదటి సంవత్సరం పీజీ జనరల్ సర్జరీ విద్యార్థి డా. కె. సురేష్ కత్రావత్ ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపుతోంది. నిద్రమాత్రలు, ఇంజెక్షన్లు అధిక మోతాదులో తీసుకొని హాస్టల్ గదిలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబం మాత్రం సీనియర్ల ర్యాగింగ్, వేధింపులే కారణమంటూ మృతదేహం దగ్గర నిరసన చేపట్టింది. మొదటి సంవత్సరం పీజీ జనరల్ సర్జరీ విద్యార్థి డా. కె. సురేష్ కత్రావత్ (26) తన హాస్టల్ గదిలో మృతి చెందాడు. ఏప్రిల్ 16, 2026 ఉదయం సహాధ్యాయులు అతని గది తలుపు తెరిచి చూసేసరికి అతను అపస్మారక స్థితిలో ఉన్నాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు మృతి చెందినట్లు ప్రకటించారు. ఈ ఘటన వైద్య రంగంలో షాక్‌లను సృష్టించింది. మహబూబ్‌నగర్‌లోని ఎస్‌వీఎస్ మెడికల్ కాలేజీ నుంచి ఎంబీబీఎస్ పూర్తి చేసి, మూడు నెలల కిందటే ఒస్మానియా మెడికల్ కాలేజీలో పీజీలో చేరాడు. హాస్టల్‌లోనే ఉంటున్నాడు. పోలీసుల ప్రాథమిక తనిఖీలో అతను నిద్రమాత్రలు, ఇంజెక్షన్లు అధిక మోతాదులో తీసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి. కానీ కచ్చితమైన కారణం తెలియాలంటే మెడికల్, ఫోరెన్సిక్ రిపోర్టులు రావాల్సి ఉందని ది హిందూ రిపోర్ట్ చేసింది. ఈ ఘటన కేవలం ఒక వ్యక్తిగత అంశం కాదు. ఇది వైద్య విద్యార్థుల మధ్య ర్యాగింగ్, మానసిక ఒత్తిడి, డిప్రెషన్ వంటి సమస్యలను బయటపెట్టింది. సురేష్ తల్లి కె. నాగమణి అఫ్జల్‌గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేసి, సీనియర్ విద్యార్థుల వేధింపులు, ర్యాగింగ్ కారణంగానే తన కుమారుడు సూసైడ్ చేసుకున్నాడని ఆరోపించారు. ప్రతిరోజూ మాట్లాడుకునే తనయుడు ఇలా చేయడం ఆమెను దిగ్భ్రాంతిలో ముంచేసింది.

# మేడిగడ్డకు ముఖ్యమంత్రి లక్ష్మీబ్యారేజ్ పరిశీలన

ఖమ్మం రూరల్ ప్రతినిధి ఏప్రిల్ 17

ఈనెల 20న తెలంగాణ సీఎం మేడిగడ్డ పర్యటన ఫిక్సైంది.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. టూర్ తర్వాత రేవంత్ రెడ్డి నస్తూర్ పల్లిలోని 40 ఎకరాల్లో వచ్చే పట్టే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వం చేపట్టిన అక్రమాలతో పాటు నిర్లక్ష్యంగా, నాసీరకంగా పూర్తి చేసిన నిర్మాణాలను వేలెత్తి చూపించింది. అందులో ఒకటే మేడిగడ్డ బ్యారేజ్. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన ఈ లక్ష్మీబ్యారేజ్ కూలిపోయిందని కాంగ్రెస్ విమర్శిస్తే .. మరి మీరెందుకు మరమ్మతులు చేపట్టలేదని బీఆర్ఎస్ కౌంటర్ ఇచ్చింది. ఈపరిణామాల నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి అక్కడ ఏం జరిగిందో తెలుసుకునేందుకు పరిశీలించేందుకు ఈనెల 20న మేడిగడ్డకు వెళ్తున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ వద్ద లక్ష్మీ బ్యారేజీని గత ప్రభుత్వ హయాంలో నిర్మించారు. గోదావరి నదిలోని నీటిని తాగునీరు నీటిపారుదల కోసం



ఉపయోగించుకోవడమే ప్రధాన లక్ష్యంగా ఈ బ్యారేజీ నిర్మించబడింది.16.17 టీఎంసీలతో దీని పూర్తి నిలువ నీటి సామర్థ్యం ఉంది. మేడిగడ్డ బ్యారేజ్ 2023 అక్టోబర్ నెలలో కుంగిపోయింది. ఈ బ్యారేజీలోని 7వ బ్లాక్ లో 18 నుండి 21వ పిల్లర్లు దెబ్బతినడంతో వాటిపై ఉన్న వంతెన వంగిపోయింది. ప్రాథమికంగా భారీ వరదల వల్ల పిల్లర్లు కుంగినట్లు గుర్తించారు. కానీ నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికల ప్రకారం ప్రణాళిక ఆ రూపకల్పన నాణ్యత లోపాలు ఉన్నట్లు నిపుణులు గుర్తించారు.

# బీజేపీపై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్ర విమర్శలు

ప్రతిజ్ఞ పత్రిక వరంగల్ ఉమ్మడి జిల్లా బ్యూరో 17 ఏప్రిల్ 2026

హనుమకొండ: వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బీజేపీ కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ ప్రజలను అవమానించేలా బీజేపీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణను పాకిస్తాన్‌తో పోల్చడం దుర్మార్గమని అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ మంత్రులు వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే పరిణామాలకు వారు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ వివక్ష చూపుతోందని విమర్శించారు. ఇది ఒక కుట్రగా ఇప్పుడు ప్రజలకు బహిర్గతమవుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పేరుతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ఆరోపించారు. కుల, మతాల పేరుతో రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. బండి సంజయ్ కుమార్, కిషన్ రెడ్డి తెలంగాణకు ప్రయోజనం చేకూర్చలేదని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం వారు గట్టిగా మాట్లాడలేదని విమర్శించారు. తెలంగాణ చెల్లిస్తున్న పన్నుల్లో తక్కువ భాగమే తిరిగి వస్తోందని, సమానత్వంతో



వ్యవహరించాలని డిమాండ్ చేశారు

# మాదిగల జనాభా శాతానికి అనుగుణంగా 11% రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్




ప్రతిజ్ఞ పత్రిక వరంగల్ ఉమ్మడి జిల్లా బ్యూరో 17 ఏప్రిల్ 2026

హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో వీ=రూా ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంఎస్పీ జాతీయ నేత మంద కుమార్ మాదిగ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన నివేదిక ప్రకారం మాదిగల జనాభా 10.43%గా తేలిందని తెలిపారు. ఈ గణాంకాల ఆధారంగా ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు 10 నుండి 11% రిజర్వేషన్లు కేటాయించడం న్యాయసమ్మతమని పేర్కొన్నారు. గతంలో మంద కృష్ణ మాదిగ లేవనెత్తిన జనాభా ఆధారిత రిజర్వేషన్ డిమాండ్ ఈ నివేదికతో సత్యమైందని అన్నారు. 9% రిజర్వేషన్లను సమర్థించిన వారు మాదిగ జాతికి అన్యాయం చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా తన వైఖరిలో మార్పు తెచ్చుకుని మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. కుల గణన నివేదికలో మాదిగలు జనాభాలోనే కాకుండా దినసరి కూలీలు, భూమిలేని నిరుపేదల్లో కూడా ముందున్నారని, ఇది వారి సామాజిక వెనుకబాటుతనాన్ని సూచిస్తుందని చెప్పారు. మాదిగల పేదరిక నిర్మూలనకు ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని, ప్రభుత్వ భూములను పంచాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ నియామకాల్లో 11% వాటా ఇవ్వాలని స్పష్టం చేశారు. అలాగే శాసన మండలి, లోక్‌సభ, రాజ్యసభలో మాదిగలకు తగిన ప్రాతినిధ్యం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మహాత్మా పూలే ద్విశత జయంతి కమిటీలో మంద కృష్ణ మాదిగకు చోటు కల్పించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. మాదిగలు సంఘటిత శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు.

## ఎస్ఐ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ కుమార్

ప్రతిజ్ఞ ఏప్రిల్ 18



తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కూచిపూడి జగదీష్ కి శుక్రవారం నాడు మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ కుమార్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుండి మండలంలో శాంతిభద్రతలు పరిరక్షణలో ఆయన ఎనలేని కృషి చేశారని, జరిగిన స్థానిక సంస్థల ఎలక్షన్లలో పూర్తి బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడ ఎలాంటి గొడవలు కాకుండా విజయవంతంగా ఎన్నికలు పూర్తి చేశారని ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ,మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని పోట్ల కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు తురక వేణు, పుల్లూరి మలుసూ రు,గాదరి బాబు, మద్దెల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం దందా సాగిస్తున్న ఆత్మకూరి జగదీష్ పై పీడీ యాక్ట్ అమలు:పోలీస్ కమిషనర్



ప్రతిజ్ఞ ఏప్రిల్ 17

రేషన్ బియ్యాన్ని దారి మళ్లించి దుర్వినియోగానికి పాల్పడుతున్న ఆత్మకూరి జగదీష్ పై పీడీ యాక్ట్ అమలు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పేదలకు ఉచితంగా అందాల్సిన బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, బయట రాష్ట్రాలక తరలిస్తుండటంతో ఖమ్మం జిల్లాలో 13 కేసులు, సూర్యాపేట, వరంగల్ జిల్లాలో రెండు కేసుల్లో ప్రధాన నిందుతుడుగా వున్న ఖమ్మం నగరానికి చెందిన ఆత్మకూరి జగదీష్ పై శు క్రవారం పీడీ యాక్ట్ అమలు చేసి హైదరాబాద్ చంచలగూడ సెంట్రల్ జైలు తరలించడం జరిగిందన్నారు.దీర్ఘకాలికంగా బియ్యాన్ని బ్లాక్ మార్కెటింగ్ చేస్తూ, తరచూ పట్టుబడటంతో పీడీ యాక్ట్‌ను నమోదు చేసినట్లు తెలిపారు. పేదల కడుపు కొట్టే రేషన్ బియ్యం మాఫియాపై కఠిన చర్యలు తప్పవని అన్నారు.

## ఘనంగా రాజ్యాంగ రక్షణ సమితి (ఆర్ఆర్ఎస్) తెలంగాణ సభ్యత్వ కార్యక్రమం ప్రారంభం



ఖమ్మం బ్యూరో ఏప్రిల్ 17

ఖమ్మం నగరం: తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగ విలువలను కాపాడేందుకు సమాజంలో సమానత్వం న్యాయం స్వేచ్ఛలను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్న రాజ్యాంగ రక్షణ సమితి (ఆర్ ఆర్ఎస్) ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈకార్యక్రమంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ (గుండె డాక్టర్) సామాజికవేత్త రాజకీయ విశ్లేషకులు ఉద్యమకారులు. డాక్టర్. ఎం.ఎఫ్. గోపినాథ్, సిహెచ్. కనకయ్య, తెలగమళ్ళ గోవిందు, మల్లెల లక్ష్మిపతి, పోతు రాజారావు, దీనవాహి సత్యనారాయణ, పోలూరి ముత్తయ్య, కుమ్మరి విమల, టేక్మాల్ శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో భాగస్వాములై ఉద్యమానికి తమ మద్దతును ప్రకటించారు. ఈసమితి ప్రధాన లక్ష్యం భారత రాజ్యాంగాన్ని రక్షించడం అంబేద్కర్ ఆశయాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లడం సామాజిక న్యాయం సాధనలో ప్రజలను చైతన్యవంతులను చేయడం. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి పౌరుడు ఈ గొప్ప ఉద్యమంలో భాగస్వామి కావాలని మనవి చేస్తున్నాం.మన హక్కుల కోసం మన భవిష్యత్తు కోసం రాజ్యాంగ పరిరక్షణ కోసం మనమంతా ఒక్కటిగా నిలబడాలి. "రాజ్యాంగం మన శక్తి -- ప్రజా స్వామ్యం మన బలం" ఈ సభ్యత్వ కార్యక్రమంలో భాగస్వాములయి సమానత్వ సమాజ నిర్మాణంలో భాగస్వామి అవ్వండి. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు బాధ్యతలు నిర్వర్తిస్తూ దేశ ఐక్యతను కాపాడటంలో ప్రతి భారత పౌరుడు భాగస్వాములు కావాలని రాజ్యాంగ రక్షణ సమితి విజ్ఞప్తి చేస్తున్నది.

# కష్టం, పట్టుదలే ఆయుధాలు ప్రవీణ్ కుమార్ రెడ్డి విజయ గాధ






ప్రతిజ్ఞ ఏప్రిల్ 17

సంకల్పం ఉంటే సాధ్యం కాదనేది ఏదీ లేదు సక్సెస్‌కు సజీవ నిదర్శనం నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామం సాధారణ కుటుంబంలో జన్మించిన ఒక యువకుడు తన కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ఎలా విజయ శిఖరాలను అధిరోహించగలడో నిరూపించిన పేరు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి. నలబోలు జనార్దన్ రెడ్డి సూర్యకళ దంపతులకు ఆగస్టు 11న జన్మించిన ప్రవీణ్, చిన్నప్పటి నుంచే కష్టాన్ని మిత్రుడిగా, లక్ష్యాన్ని మార్గదర్శిగా చేసుకుని ఎదిగిన వ్యక్తి. జిల్లా పరిషత్ హై స్కూల్ గోళ్లపాడు లో పదో తరగతి వరకు చదివిన ఆయన, సర్వేపల్లి రాధాకృష్ణ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, ఆర్‌జేసీ కాలేజీలో డిగ్రీ పూర్తిచేశారు. అనంతరం మహమ్మదీయ పీజీ కాలేజీలో ఎంసీఏ పూర్తి చేసి ఉన్నత విద్యను సాధించారు. చదువు అనేది కేవలం ఉద్యోగం కోసం కాకుండా, జీవితాన్ని నిర్మించడానికి అనేది ఆయన నమ్మకం. పూర్తయ్యాక హైదరాబాద్‌కు వెళ్లి సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగం చేపట్టినా, తన మనసుకు నచ్చని మార్గంలో ముందుకు సాగకుండా ధైర్యంగా నిర్ణయం తీసుకుని తిరిగి ఖమ్మం చేరుకున్నారు. అక్కడ ప్రైవేట్ హాస్పిటల్‌లో పనిచేస్తూ జీవిత పోరాటాన్ని కొనసాగించారు. ఇదే సమయంలో ప్రభుత్వ ఉద్యోగం లక్ష్యంగా గ్రూప్-2 కోచింగ్ కోసం హైదరాబాద్ అశోక్ నగర్‌లోని ఆర్‌సి రెడ్డి ఇన్‌స్టిట్యూట్‌లో చేరి కృషి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నోటిఫికేషన్ల కోసం ఎన్నో ఆశలు పెట్టుకున్నా, అవి నెరవేరకపోయినా ఆయన వెనుదిరగలేదు. విఫలాలను ఓటమిగా కాకుండా పాఠాలుగా స్వీకరించి మళ్లీ ప్రైవేట్ రంగంలో కంప్యూటర్ ఫ్యాకల్టీగా పనిచేశారు. జీవితంలో ప్రతి మలుపును అవకాశంగా మార్చుకోవడం ఆయన ప్రత్యేకత. వివాహం అనంతరం జీవితంలో కీలక మలుపు తిరిగింది. ఒక స్నేహితుడి సూచనతో ఎల్ఐసీ రంగంలో అడుగుపెట్టిన ప్రవీణ్ కుమార్ రెడ్డి, తక్కువ కాలంలోనే అసాధారణ ప్రతిభను కనబరిచారు. కేవలం మూడు సంవత్సరాల్లోనే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన వీణ=ు (వీఱశ్రీశ్రీఱశీఅ ణశీశ్రీశ్రీఖతీ =శీబఱఎ ఖఎశ్రీవ) స్థాయిని సాధించడం ఆయన కృషికి నిలువెత్తు నిదర్శనం. తక్కువ పాలసీలతో అధిక ప్రీమియం సేకరించి వరంగల్ డివిజన్‌లో రికార్డు సృష్టించడం ఆయన ప్రొఫెషనల్ ప్రతిభను స్పష్టంగా చూపిస్తుంది. హెల్త్ ఇన్సూరెన్స్ రంగంలో కూడా క్లబ్ స్థాయిని సాధించి, తన సేవలను మరింత విస్తరించారు. ప్రస్తుతం ఎల్ఐసీతో పాటు రియల్ ఎస్టేట్ మరియు వివిధ మార్కెటింగ్ రంగాల్లో ముందంజలో కొనసాగుతూ, తన సామర్థ్యాన్ని విస్తృతంగా నిరూపిస్తున్నారు. వృత్తిపరమైన విజయాలతో పాటు, సామాజిక సేవలో కూడా ఆయన ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. "నేను సైతం" అనే సేవా స్ఫూర్తితో పేద పిల్లలకు అన్నదానం, వికలాంగులకు బట్టల పంపిణీ, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నారు. సమాజానికి తిరిగి ఇవ్వాలనే భావనతో ముందుకు సాగుతున్న ఆయన సేవలను గుర్తించిన విజయవాడ ఉషోదయ ఫౌండేషన్, గత సంవత్సరం ఆయనను జాతీయ సేవారత్న అవార్డుతో ఘనంగా సత్కరించింది.అనేక ఆటంకాలు, నిరుత్సాహాలు, అనిశ్చిత పరిస్థితులు ఎదురైనా... వాటిని జయించి, ప్రతి అవకాశాన్ని విజయంగా మలచుకున్న నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, నేటి యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తున్నారు. ఆయన జీవితం ఒక గొప్ప సందేశం చెబుతోంది పరిస్థితులు కాదు పట్టుదలే మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది."

# ఘనంగా ఏఐటీయూసీ బద్వేల్ ఏరియా 13వ మహాసబ

-కార్మికుల కడుపు కొట్టే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి భాదుల్లా డిమాండ్

కడపబ్యూరో ప్రతిజ్ఞ న్యూస్ రిపోర్టర్






ఈరోజు ఏఐటియుసి బద్వేల్ 13వ ఏరియా మహాసభ ఏఐటీయూసీ మాజీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ జెండా ఎగరవేయడం జరిగింది. అనంతరం ఏఐటియుసి ఏరియా కార్యదర్శి పివి రమణ అధ్యక్షతన సమావేశం ప్రారంభించుకొని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాదుల్లా, వేణుగోపాల్ మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆవిర్భవించి 106 సంవత్సరాలు కార్మికుల కోసం, కష్టజీవుల కోసం, కార్మికుల హక్కుల కోసం, పని గంటల కోసం, అలాగే ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా సమస్యలతో ఎదుర్కొంటున్నారని, కానీ ఇప్పటి వరకు సరైన పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2014-19 కాలంలో ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలను 50 శాతం పెంచి ఆదుకున్న చరిత్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉందని అదే విధంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా న్యాయం చేయాలని కోరారు.ప్రస్తుతం అమల్లో ఉన్న ఆప్కాస్ వ్యవస్థలో చిన్న చిన్న లోపాలు ఉన్నాయని, వాటిని సరిచేసి ఉద్యోగులకు మెరుగైన సేవలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు.గత జగన్ ప్రభుత్వ హయాంలో 11వ పిఆర్సి కమిటీ సీఎస్ కమిటీలు 30 శాతం వేతనాలు పెంచాలని సిఫారసు చేసినా, కేవలం 23 శాతం మాత్రమే పెంచడం అన్యాయం చేశారని గుర్తు చేశారు.హెచ్ఆర్ పాలసీ అవసరం మెప్మా, స్పెర్స్ ఉద్యోగులకు మాదిరిగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా హెచ్ఆర్ పాలసీ అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న పూర్తి కాలం ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఇప్పటివరకు సర్వీస్ రూల్స్ లేకపోవడం అన్యాయమని దురదృష్టకరమని, వీలైనంత త్వరగా నియమ నిబంధనలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఇంక్రిమెంట్లు, సంక్షేమ పథకాలు 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్న సీనియర్లకు, కొత్తగా చేరిన వారికి ఒకే విధమైన జీతాలు ఇవ్వడం అన్యాయం అని, సీనియార్టీ ఆధారంగా ఇంక్రిమెంట్లు కల్పించాలని వారు కోరారు. అలాగే ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్టుగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేసి, వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, బాలు,సిపిఐ రూరల్ కార్యదర్శి ఇమ్మానియేల్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంకటరమణ ఏఐటియుసి నాయకులు జియల్ నరసింహ నాగేష్ పేరయ్య సఫా గురయ్యా నరసింహులు ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేశ్వరి లక్ష్మీదేవి ఆటో యూనియన్ నాయకులు చిన్న మురళి మినీ లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు రవీంద్ర భాష మహిళా సంఘం సిపిఐ నాయకురాలు రవికుమార్, కోడూరు కేశవ,విజయమ్మ, సునీల్, సన్నమాల చెన్నయ్య, షాహీదా, గూడూరు పెంచలయ్య,,తదితర కార్మిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మామూళ్ల మత్తులో రెవెన్యూ మైనింగ్ అధికారులు

కడపబ్యూరో ప్రతిజ్ఞ న్యూస్ రిపోర్టర్




లీజు సమయం అయిపోయిన ప్పటికీ..అక్రమంగా కంకర, మట్టి తరలింపు-నిద్రావస్థలో మైనింగ్ అధికారులు అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్షంగా తోలకాలను అడ్డుకుంటాం - సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ హెచ్చరిక బద్వేల్ నియోజకవర్గం లోని ప్రకృతి సంపద అయిన మట్టి కంకర అక్రమార్కులకు వరంగా మారిందని, అడ్డుకోవాల్సిన అధికారులు సైతం అక్రమార్కులు ఇచ్చే మామూళ్ల మత్తులో జోగుతూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ ఘాటుగా విమర్శించారు. శుక్రవారం ఉదయం స్థానిక బద్వేల్ పట్టణంలోని భగత్ సింగ్ నగర్ లో గల పార్టీకార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, గోపవరం మండలం శ్రీనివాసపురం, సంగసముద్రం మ ధ్యలో క్వారీకి ఎలాంటి అనుమతులు లేవని లీజు సమయం అయి నప్పటికీ అనుమతి తీసుకోకుండా క్వారి నిర్వహించడమే కాకుండా టన్నుల కొద్ది కంకరను బయటకు తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని . ఎవరైనా లీజు సమయం ఉందా అని దానికి సమాదానం చెప్పకుండా నిర్లక్ష్యంగా ఉండడమే కాకుండా అది కారులను కూడా తప్పుదోవ పట్టించి ఎలాంటి సమాధానం ఇవ్వకుం డా నిర్వాహకులు క్వారీ నడుపుతున్న తీరు చూస్తుంటే రాజకీయ అం డదండలతో అదికారులను ప్రలోభపెట్టి నడుపుతున్నట్లు తెలుస్తోందన్నారు. ముఖ్యంగా సీనరీస్ చార్జెస్ పేరుతో ప్రభుత్వానికి మొండిచేయి చూ పుతున్నారు. కంకర తరలింపులో పంచాయతీకి 50 శాతం, మం డల పరిషత్కు 30 శాతం జిల్లా పరిషత్కు 20 శాతం రాయితీ కట్టాల్సి ఉండగా అలాంటివి కట్టకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని . ఒకవేళ ఎవరైనా అడిగితే మాత్రం ఒకటో, రెండో కట్టి వాటిని బూచిగా చూపించి వందల ట్రాక్టర్లు కంకరను తరలిస్తున్నారని విమర్శించారు. ఈ విషయం మైనింగ్ అదికా రుల దృష్టికి వెళ్లిందో, లేదో తెలియదు గాని, మండంలోని అన్ని క ర్యాలయాలను ప్రలోభ పెట్టి అధికారులకు సమాచారం ఇవ్వకుండా నిర్వహిస్తున్నట్లు సమాచారం. గతంలో ఈ క్వారి ఒకరి పేరుతో ఉన్నప్పటికీ ఆ నిర్వాహకులు క్వారి నిర్వహించకుండా బయటకు వెళ్ళిపోవడంతో అదే పేరుమీద నడుపుతున్నట్లు తెలుస్తుంది. ఒకరి పేరుమీద క్వారి అనుమతి తీసుకుని మరొకరు నడపడం చట్టవిరుద్ధమని అధికారులకు తెలిసినప్పటికీ అక్రమార్కులు ఇచ్చే మామూలు మత్తులో జోగుతూ చూసి చూడనట్లు వ్యవహరిస్తూ దొంగనిద్రను నటిస్తున్నారని వారు ఘాటుగా విమర్శించారు. అలాగే బద్వేల్ పట్టణంలోని శివాలయం వెనుక ప్రాంతంలో ఉన్న కొండలను పిండి చేస్తూ ట్రాక్టర్లతో టిప్పర్లతో రాత్రిపూట మరియు ప్రభుత్వ సెలవు దినాలలో వందలాది ట్రిప్పులు తోలుతున్నారని ఈ ట్రాక్టర్లు టిప్పర్లు తోలుతున్న డ్రైవర్లు మద్యం మత్తులో జనావాసాల మధ్య ప్రజలను భయభ్రాంతులను చేసే విధంగా డ్రైవింగ్ చేస్తూ ఎవరైనా ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని, జనావాసాల రోడ్లమ్మడి చిన్న పిల్లల సైతం రోడ్లమీద తిరుగుతుంటారని వీటివలన ప్రజల ప్రాణాలకు భరోసా లేకుండా పోతున్నదని దీనికి ఏదైనా సమస్య జరిగితే అధికారుల సమాధానం చెప్పాల్సి వహించాల్సి వస్తుందని ఆయన ఘాటుగా విమర్శించారు.ఈ విషయమై అధికారులను అడగగా లైసెన్స్ అనుమతి విషయం మాకు కూడా తెలియదని చెప్పుకొస్తు న్నారు. అయితే పన్నులు చెల్లిస్తున్నారా అని అడగగా సరైన సమా ధానం లేకపోవడంతో వారి నిర్వాహకం బయటపడుతుంది. దీనికి ఎలాంటి అనుమతులు లేకపోయినా నడుపుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. టన్నుల కొద్ది కంకరను బయటకు తరలిస్తూ చే ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారని,?? తక్షణమే అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో మేమే ప్రత్యక్షంగా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కె జకరయ్య, ఏరియా కమిటీ సభ్యులు రామరాజు విజయరావు నారాయణ గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు